**ఈవారం కథ**

# ఆమె

**పోలాప్రగడ సత్యనారాయణమూర్తి**

"నన్ను పెళ్ళిచేసుకుంటారా?"

ఒడిలో ఆటంబాంబు పేలినట్లు రంగనాథం ఉలిక్కిపడ్డాడు. పార్కులో వున్న సిమెంట్ బెంచీ మీద వెల్లకిలా పడుకుని, గతాన్నీ ఆ గతాన్నీ నెమరేసుకుంటూ తన చేతగానితనానికి ఓ నిట్టూర్పూ, తన దురదృష్టానికి ఓ నిశ్వాసా వదులుతూ, దరిద్రాన్నీ ఆకలినీ ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా పీలుస్తూన్న ఆ యువ నిరుద్యోగి కాస్తా లేచి కూచున్నాడు.

ఎదురుగా పాతికేళ్ళు దాటి, ముప్ఫయి ఏళ్ళు దాటకుండా, యౌవనం తాలూకు మిసమిసలకి హద్దుగా నిలబడ్డ యువతి! వయస్సుకి తగ్గ లావూ ఎత్తూ; మరీ అంత బంగారావు రంగు కాకపోయినా పచ్చగా వుంది. తీర్చిదిద్దిన కనుముక్కు తీరూ, పొడుగైన వాలుజడా, కుదురైన విగ్రహం, కళ్ళల్లో కాంతీ, ముఖంలో గాంభీర్యం తోగూడిన ఆకర్షణ. ఒయ్యారం లేదు కాని నుంచోడంలో ఓ నాజూకుతనం కనిపిస్తోంది. తల వాల్చి నేలకేసి చూస్తూన్నా ఆ చూపులు తనవైపే ఉన్నాయని అర్థం అయింది రంగనాథానికి.

ఎవరో అయినింటి అమ్మాయే అయి వుంటుంది.

తను విన్న మాటలు ఆ అమ్మాయి అన్నవే! ఈ చుట్టుపట్ల ఇంకెవ్వరూ లేకపోవడం వల్ల, అవి తనని ఉద్దేశించి అన్నవే–

సందేహం లేదు.

మరోమారు ఆమెకేసి పరకాయించి చూశాడు రంగనాథం. అదే సమయంలో కళ్ళు ఎత్తి ఆమె అతనికేసి చూసి, వెంటనే సిగ్గు తెరలు ముంచుకొచ్చి కళ్ళు దించేసుకుంది.

సిగ్గుతో, అలా తల వంచుకొని నుంచున్న ఆ యువతి, లలిత లావణ్యాలకి ప్రతిరూపం అయిన స్త్రీత్వానికి ప్రతీకలా కనిపించింది. రంగనాథం లోని పురుషత్వం ఒక్కమారు పులకించింది.

ఒక అందాల వయ్యారి రావడం, తనని పెళ్ళాడతారా అని అడగడం –

ఇది కలా? నిజమా?

రంగనాథం ఆమెకేసి కన్నార్పకుండా చూశాడు. తనని అతను చూస్తున్నాడని ఆమె గ్రహించినట్టుంది. తల ఎత్తకుండా నేలకేసే చూస్తూ, కుడికాలి బొటన వేలితో నేల మీద అర్ధచంద్రాలు చుడుతూ, నెమ్మదిగా, బిడియంగా 'క్షమించండి' అంది.

అప్పటి వరకూ రంగనాథం మనస్సులో వున్న అనుమానం కాస్తా ఆ మాటతో మాయమైపోయింది. ఎవరో పిచ్చిదో, బజారు రకమో అనుకున్నాడు, ఇందాకా ఒక్క క్షణం. ఇప్పుడా సందేహం కాస్తా ఎగిరిపోయి దాని స్థానంలో ఒక గౌరవం, ఒక పూజ్యభావం, ఒక ఆసక్తీ, కుతూహలం పెరిగాయి, 'క్షమించండి' అన్న ఆ మాటతో.

సరిగా లేచి కూర్చుని, ఆ సిమెంటు బెంచీ మీదే ఓ పక్కకి జరిగి, మరోపక్క ఆమె కూర్చోడానికి చోటు కల్పిస్తూ 'కూర్చోండి' అన్నాడు రంగనాథం.

ఆమె కాదనలేదు – మొహమాటపడాలేదు. తటపటాయించనూ లేదు. నిశ్చలంగా ముఖంలో కాస్త ప్రశాంతత కల్పరచి, నెమ్మదిగా కూర్చుంది. అయితే ఇంకా తల వంచుకునే వుంది. అతను ఆమెకేసి చూస్తూనే వున్నాడు. అతని కళ్ళు తన అందమైన శరీర భాగాల్ని తాకి, పులకింతలు కలిగించాయేమో, బుజంమీంచి వెనక్కి వెళ్ళిన పైటని చేత్తో రెండో బుజం మీదకి నుతారంగా తీసుకుని, వళ్ళంతా కప్పుకుంది.

అందులో ఓ అందం కనిపించింది రంగనాథానికి. ముచ్చటపడి నవ్వుకున్నాడు.

చాలాసేపు వాళ్ళిద్దరి మధ్యా మౌనం.

ఏం మాట్లాడదాం అన్నా గొంతులో ఏదో ఇబ్బందీ, వణుకూ, బిడియం, మొహమాటమూను. ఇద్దరిదీ అదే పరిస్థితి.

ఇంకో అయిదు నిముషాలు గడిచాయి.

చివరికి నిశ్శబ్దాన్ని ఆమే భగ్నం చేస్తూ "మీరేమన్నా అనుకున్నారా – అదే అలా నోరు తెరిచి అడిగినందుకు..." అంది.

రంగనాథం వెంటనే తడబడుతూ, ఇబ్బందిగా నవ్వుతూ "అబ్బే... అదేం లేదండీ. ఏం లేదు" అన్నాడు.

ఆమె తల ఎత్తకుండా ఇంకా నేలకేసే చూస్తూ "ఎందుకనుకోరులెండి – ఓ ఆడపిల్ల వచ్చి అలా అవడం విడ్డూరమే! కాదనను ... కాని..." అంటూ ఆగిపోయింది, ఆమె ఇంకా ఏదో చెప్పబోతూ.

"చెప్పండి" అన్నాడు రంగనాథం.

"మీకు వెనకా ముందూ ఎవరూ లేరు – అవునా?"

"అవును" –

ఈ సంగతి ఈమెకెలా తెలిసిందా అని ఆశ్చర్యపోయాడు రంగనాథం.

"ఎలాగో అలాగ కష్టపడి చదివి బి.ఏ. అనిపించుకున్నారు. డిగ్రీ వచ్చింది కాని ఉద్యోగం రాలేదు."

"ఇంక వస్తుందన్న నమ్మకమూ లేదులెండి" నిరాశతోకూడిన ఓ నీరసపు నవ్వు నవ్వాడు.

"రోజు గడవడం కష్టంగా వుంది కదూ?"

"అలవాటయిపోయిందిలెండి. ఓ రోజు అన్నం తినకపోయినా బతకగలను అని కూడా ఋజువయిపోయింది" – ఎంత ఛలోక్తిగా చెప్పాలనుకున్నాడో, అంత విషాదం పలికింది అతని గొంతులో–

ఆమె జాలిగా నిట్టూర్చింది.

"అది సరే – ఈ విషయాలన్నీ మీ కెలా తెలిశాయి?"

"చెబ్తా. ముందీ విషయం చెప్పనీయండి. మీకు ఎవరూ లేరు. నాకు అందరూ వున్నారు – తల్లీ, తండ్రీ, తమ్ముడూ, చెల్లాయి. మీకు డిగ్రీవుంది; నాకు డిగ్రీ లేకపోయినా, టెక్నికల్ క్వాలిఫికేషన్ వుంది. టైపూ, షార్టుహేండూ హయ్యర్ పాసయ్యాను. మీకు ఉద్యోగం లేదు. వాకు నెలకి దాదాపు నాలుగు వేలు వచ్చే ఉద్యోగం వుంది"



"మరి, ఇన్ని వుండి ఏమీ లేనివాణ్ణి..." అంటూ మధ్యలో ఆగిపోయాడు రంగనాథం.

"అదా మీ అనుమానం...?"

"అది కాదండీ. ఆత్మీయులందరూ వున్నారు. మీకు ఉద్యోగం వుంది – అందం వుంది. మీకేం లోటని? అన్నీ వున్న మీరు, ఏమీలేనివాణ్ణి నన్ను అలా అడగడం..."

ఆమె విషాదంగా నిట్టూర్చింది.

"అది సరే – నా వివరాలన్నీ మీకెలా తెలిశాయి?"

ఆమె నవ్వి, "ఎలాగా? నెల్లాళ్ళక్రితం మీరు జె అండ్ జె కంపెనీలో ఉద్యోగానికి వచ్చారు అవునా? ఆ కంపెనీలో నేను స్టెనోని. ఎం.డి.గారు మిమ్మల్ని ఇంటర్వ్యూ చేస్తున్నప్పుడు నేను ప్రక్కనే వున్నాను. అప్పుడు మీ కొన్ని విషయాలు తెలిశాయి. మీరు ఓ రోజు బస్ స్టాప్‌లో మా ఆఫీసు ప్యూన్‌తో మాట్లాడుతున్నారు. బస్ కోసం వెయిట్ చేస్తూన్న నేను ఆ ప్రక్కనే నిలబడ్డాను. అప్పుడు కొంత తెలిసింది మీ గురించి. అంతకంటే – మీరుంటూన్న రూమ్ లేదూ? ఆ యింటివారి రెండో కోడలు నా క్లాస్‌మేట్. రూమ్ తాళం వేసుకుని వెళుతూన్న మిమ్మల్ని చూపించి మీ వివరాలు చెప్పమని తనని అడిగాను. తను చెప్పింది చాలా సంగతులు మీ గురించి –"

"అబ్బో! చాలా సి.ఐ.డి. వర్క్ చేశారే!" నవ్వుతూ అన్నాడు రంగనాథం.

"తప్పదు మరి, అవసరం అనుకున్నాక" నిర్లిప్తంగా అంది ఆమె–

"అదే నాకు అర్థంకావడం లేదు. మీరు చెప్పిందాన్నిబట్టి చూస్తే, 'కో' అంటే కోటి మంది వచ్చి క్యూలో నిలబడతారు మిమ్మల్ని పెళ్ళిచేసుకోడానికి. అలాంటిది – అందమూ, బంధు బలగమూ, ఉద్యోగమూ, డబ్బూ, ఏవీ లేని నాలాంటి..."

"అలా అనకండి. అన్నీ ఉన్నాయి నాకు. అందరూ వున్నారు. కాని ఏం లాభం? ఆఅందరికీ నా ఉద్యోగం, సంపాదనా, డబ్బూ, వీటిమీదే కావి

నామీద ప్రేమ లేదు. ఓ మారు నా పెళ్ళి ప్రస్తావన వచ్చి, 'పెళ్ళి అయి నువ్వు వెళ్ళిపోతే ఎలాగమ్మా – ఈ సంసారం ఎలా నడుస్తుంది' అన్నాడు మా నాన్న. 'ముప్ఫయి ఏళ్ళు వచ్చి నువ్వు ఎలాగా ముదిరిపోయావు. నీకు పెళ్ళి కాదు. చెల్లెలికైనా లేత వయసు దాటకుండా పెళ్ళిచెయ్యాలి' అంది మా అమ్మ. 'అక్కయ్యోయ్! నా డిగ్రీ పూర్తవకుండా పెళ్ళి చేసుకున్నావు కనక. మధ్యలో మునిగిపోతాను' అంటూ వుంటాడు మా తమ్ముడు. ఇప్పుడు చెప్పండి. వీళ్ళంతా నాకు ఆత్మీయులా? నా డబ్బుకి ఆత్మీయులా?" ఈ మాటలంటూన్నప్పుడు ఆమె కళ్ళు మరింత పెద్దవిగా, తీక్షణంగా, ఎర్రగా అయ్యాయి.

రంగనాథం అసక్తిగా వినసాగాడు.

"ఇది ఇంట్లో పరిస్థితి – ఇంక ఆఫీసులోనూ – బయట సంఘంలోనూ ఎదురుగా, మర్యాదగా నవ్వుతూ మాట్లాడుతూన్నా ప్రతీవాడూ వెనకాల నా మీద జోక్‌వేసేవాడే – నన్ను తేలిగ్గా చూసేవాడే! వాళ్ళ చేష్టల్ని బట్టీ, వాళ్ళ మాటల్ని బట్టీ నాకు అర్థం అవుతోంది, వాళ్ళు నన్ను ఎంత చులకనగా చూస్తున్నదీను..."

"పెళ్ళికాని వాళ్ళని చూస్తే లోకానికి అలాగే వుంటుందండి"

"అందుకే నేనో నిర్ణయానికి వచ్చాను. నా సంపాదనసీ నా డబ్బునీ కాకుండా నన్ను నన్నుగా ప్రేమించే వ్యక్తికావాలి. ఈ సంఘం నోరు మూయించి నాకు అండగా నిలబడి ధైర్యాన్నిచ్చే మనిషి కావాలి. ప్రేమించి ఆదుకునే వ్యక్తి – అందుకు నేను పెళ్ళి చేసుకోవాలి. నాకు తగిన భర్త దొరకాలి. అటువంటి వ్యక్తిని వెతుక్కోవాలి. ఇలా నిర్ణయించుకొన్నాక నా దృష్టిలోకి మీరు వచ్చారు. ఆనాటి నుంచీ మీ గురించి తెలుసుకుంటూనే వున్నాను. ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా మీకు ఉద్యోగం రాలేదు. అయినా మీరు నిరుత్సాహపడలేదు. మీలో ఓర్పూ సహనం సమృద్ధిగా వున్నాయి. ఏ దురలవాట్లూ లేవు. మంచి నడవడిగల వ్యక్తి అని మా స్నేహితురాలు చెప్పింది. ఇంకేం? నేను వెతుకుతూన్న అర్హతలన్నీ మీలో వున్నాయి. అప్పటి నుంచీ నేను మీ గురించి ఆలోచించడం మొదలెట్టాను. ఆలోచించి ఆలోచించి, ఓ నిర్ణయానికి వచ్చాను. వచ్చి, ఆ నిర్ణయం మీకు ఇప్పుడు చెప్పాను. మీకు అభ్యంతరం లేకపోతే ..." మళ్ళీ సిగ్గు అడ్డువచ్చి మాట మధ్యలో ఆగిపోయింది...

"అభ్యంతరం ఏమిటి? ఇంతకంటే అదృష్టం వస్తుందా నాకు? కానయితే..."

"మీ అనుమానం నాకు అర్థం అయింది" నేను మీ కంటే ఒకటి రెండేళ్ళు పెద్దదాన్ని అయి వుంటానని! – నా కిప్పుడు ముప్ఫయి"

"నాకు ఇరవై ఎనిమిదే అనుకోండి. అయినా అది కాదు నేను ఆలోచిస్తూన్నది..."

"ఉద్యోగం లేదనా? నాకుంది కదా? ఓ వెయ్యో పన్నెండు వందలో మా నాన్నా వాళ్ళకి పంపించినా మిగిలింది మనకి చాలు. మీకూ ఉద్యోగం వస్తుందా వస్తుంది. లేకపోయినా ఫరవాలేదు. లేదనే భావంతో మిమ్మల్ని ఎప్పుడూ నేను చులకనగా చూడను సరా?"

"అవన్నీ సరే అనుకోండి. మీ అందానికి నేను తగుదునా అని..." నిజాయితీగానే అన్నాడు రంగనాధం.

అతని ముఖంలోకి ఓ మారుచూసి, మనస్ఫూర్తిగానే అతను ఆ మాటలన్నాడని నమ్మకం కుదిరి, నవ్వుతూ అంది "తగుదురో తగరో అది నేను ఆలోచించుకోవలసిన విషయం – మీరు కాదు..."

అతను ఆ మాటలకి పకపకా నవ్వాడు.

ఆమె కూడా అతని నవ్వులో శ్రుతి కలిపింది.

అలా నవ్వుకుంటూనే మాట్లాడుకున్నారు. ఇద్దరూ నాలుగైదు రోజులు –

నవ్వుకుంటూనే దగ్గరయ్యారు. దగ్గిర అయి, మేరేజ్ రిజిష్ట్రార్ ఆఫీసులో సంతకాలు పెట్టారు.

నవ్వుకుంటూనే కాపురం సాగించారు, నాలుగేళ్ళూ నాలుగు నిమిషాల్లా – నాలుగేళ్ళయేసరికి నవ్వులు ఆగిపోయాయి. ఆయిదో ఏట ఆరంభం అయింది అసలు కథ –

రంగనాథం ముఖంలో రంగులు మారసాగాయి.

మొదట్లో చిన్న బుచ్చుకుని తనని తాను నింధించుకోసాగాడు. "ఎన్నాళ్ళిలా నువ్వు సంపాదించడం నేను కూర్చుని తినడమూను. ఈ జన్మకిక నాకు ఉద్యోగం వచ్చేలాగ లేదు" అని బాధపడడం పరిపాటయిపోయింది.

"ఆదేవిటి? మనిద్దరిలో ఎవరు సంపాదిస్తే ఏం? నా సంపాదన నీది కాదా?" అని ఆమె సర్ది చెప్పబోతే "ఆరిందాలా నువ్వు నాకు సర్దిచెప్పక్కర్లేదు. నువ్వు నా పరిస్థితిలో వుంటే నీకు తెలిసేది. ఈ పది రూపాయిలూ నాకియ్యి అని నోరు తెరిచి అడగడం ఎం కష్టం? అందులో మొగాడికి?" అని విసుక్కునే వాడు.


అతనిలోని నిరుత్సాహం పోగొట్టడంకోసం ఆమె నవ్వి "అబ్బ – మొగాడుగారూ? అలాగా? అయితే రేపటి నుంచి నెలజీతం అంతా నీ దోసిట్లోనే పోస్తాను. అవసరం అయినప్పుడు నేనే అడుగుతూ వుంటాను, ఈ పది రూపాయిలూ ఇమ్మని నోరు తెరిచి – ఏం?" అని పకపకా నవ్వేది.

దాంతో అతనికి మరింత ఉక్రోషం వచ్చేది. తనంత సీరియస్‌గా చెబుతూ వుంటే, అలా తేలిగ్గా నవ్వి పారేస్తుందేవిటి? ఏమైనా తనని కుర్రాడిక్రింద కట్టి ఆడిస్తోంది. అవును, ఆడిం

## ◆ షూటింగ్ ఎగ్గొట్టి... ◆

షూటింగ్ అంతా అయిపోయిన తరువాత కంటిన్యూషన్ కోసం అవసరమైతే కొన్ని సీన్లని తీస్తూ వుంటారు. దాన్నే ప్యాచ్‌వర్క్ అంటారు. ప్రతి సినిమాకు ప్యాచ్‌వర్క్ వుంటుంది. ఇటీవల 'కీమత్' చిత్రం రెండు రోజుల ప్యాచ్‌వర్క్‌లో రైజింగ్ హీరో అక్షయ్‌కుమార్‌ని పాల్గొనవలసిందిగా ఆ చిత్ర నిర్మాత కోరాడు. "ఆ రెండు రోజులు నేను చాలా బిజీ, వేరే చిత్రానికి డబ్బింగ్ చెప్తున్నాను. కాబట్టి రావడానికి నాకు కుదరదు" అని అక్షయ్ తెగేసి చెప్పడంతో పాపం ఆ నిర్మాత ఆ చిత్రాన్ని అలాగే విడుదల చేయడానికి నిశ్చయించుకున్నాడు. ఇదిలా వుండగా అసలు అక్షయ్‌కుమార్ ఆ రెండురోజులు ఏ చిత్రానికి డబ్బింగ్ చెప్పలేదట! రవీనా టాండన్ నైరోబీ వెళుతుండటంతో ఆమెతో ఆ రెండు రోజులు హాయిగా ఎంజాయ్ చేశాడట! ఈ విషయాన్ని 'కీమత్' నిర్మాత ఆలస్యంగా తెలుసుకుని బేరమన్నాడు.

– బాషా





## సినిమాల్లేని మధు

సక్రమమైన ప్లానింగ్, గైడెన్స్‌లేక 'రోజా'బాల మధు తన చక్కటి కెరీర్‌ని చేజేతులా నాశనం చేసుకుంది. దగ్గరి బంధువైన హేమమాలిని కోరిక మేరకు ఆమె దర్శకత్వంలో 'మోహిని' అనే టెలీ సీరియల్‌లో మధుబాల నటించి పెద్ద తప్పు చేసింది. బుల్లి తెరకు వలస వెళ్ళడంతో, వెండి తెర ఆఫర్లు వెనక్కు తగ్గాయట!

— బాషా

## తనయుని సినిమాకు తండ్రి డైరెక్షన్!



ప్రముఖ ఫైట్ మాస్టర్ వీరుదేవగన్, పోరాటాల హీరో అజయ్ దేవగన్‌కి తండ్రి అన్న సంగతి తెలిసిందే! అజయ్ హీరోగా నటిస్తున్న 'హిందుస్థాన్‌కి కసమ్' అనే చిత్రాన్ని వీరుదేవగన్ మొదటిసారిగా డైరెక్ట్ చేస్తున్నాడు. విదేశీ సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో, పూర్తిగా విదేశాలలో అత్యంత భారీగా, హాలీవుడ్ యాక్షన్ చిత్రాలను తలదన్నే విధంగా ఈ చిత్రం రూపొందుతుందట!

---

చదూ? తను రెండేళ్ళు చిన్న కదా?

ముభావంగా వుంటూ విషాదంగా కనిపిస్తూ విసుక్కుంటూ మాట్లాడుతూ, రోజు రోజుకీ కుంచించుకుపోతూన్న రంగనాథాన్ని చూసే సరికి ఆమెకి ఆందోళన ఎక్కువైంది.

అతనిలో పూర్వపు ఆనందాన్ని ఆత్మవిశ్వాసాన్ని తీసుకురావడం ఎలా?

కన్నవారికి పంపించే వెయ్యి రూపాయిలూ పోను మిగిలిన వెల జీతం అంతా తెచ్చి అతనికే ఇచ్చేది.

అందంగా అలంకరించుకుని ఆఫీసుకి వెళ్ళడం అతనికి ఇష్టం వుండడం లేదని, పూర్వపు సరదాలూ అవీ తగ్గించేసుకుంది. స్నేహితులతో వెళితే విసుక్కుంటున్నాడని, తిన్నగా ఆఫీసుకి వెళ్ళి, ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేస్తోంది.

నవ్వుతూ మాట్లాడితే ముఖం చిట్లించుకుంటున్నాడని, ముఖం మీంచి నవ్వు కూడా చెరిపేసుకుంది. చురుకుతనం చలాకీతనం కూడా తగ్గించేసుకుంది.

యాంత్రికంగా మారిపోయింది.

జీవచ్ఛవంలా తయారైంది.

అతనికోసం, అతనికి ఇష్టం వుండేలా తన కోరికల్నీ అలవాట్లనీ, నడవడినీ అన్నీ మార్చుకొంది.

మానసికంగానూ శారీరకంగానూ మరో మనిషిలా తయారైంది. అప్పుడైనా అతను తన మనిషి అవుతాడనే ఆశతో –

ఆమె ఎంత అనుకూలంగా మారుతూ వుంటే అతను అంత ప్రతికూలంగా వుండసాగాడు.

రోజురోజుకీ విసుక్కోవడం, నూటి పోటి మాటలు విసరడం – అవమానపరచడం, అందులో ఆనందించడం, నిత్యకృత్యం అయిపోయింది రంగనాథానికి –

ఆమెకి ఓర్పు నశించింది.

సంతోషం కనుమరుగైంది.

కన్నకలలన్నీ కరిగిపోయాయి.

జీవితంపట్ల ఆసక్తి తగ్గిపోయింది.

అలసిపోయింది.

ఆ రోజు –

"తొమ్మిది కావస్తోంది – ఏమిటి ఇంకా పడుకునే వున్నావు?" అన్నాడు రంగనాథం కర్కశంగా–

ఆమె జవాబు చెప్పలేదు.

"ఆఫీసుకి వేళవుతోంది"

"వెళ్ళక్కర్లేదు"

"ఏం?"

"ఉద్యోగానికి రాజీనామా చేశాను"

రంగనాథం ఉలిక్కి పడ్డాడు.

"ఏం? ఎందుకని?"

"ఉద్యోగం చెయ్యడం ఇష్టం లేదు"

"సంసారం గడిచేదెలా?"

ఆమె మాట్లాడలేదు.

"మరి మీ వాళ్ళకి డబ్బు పంపించడం?"

"అక్కర్లేదు. వెల్లాళ్ళ క్రితమే తమ్ముడికి ఉద్యోగం వచ్చింది"

"ఓహో – అదా సంగతి? మరి మన సంగతి?"

"అది మీరు ఆలోచించండి"

"అంటే...?"

"మీరు తెస్తే తినడం – లేక పోతే పస్తులుండటం..."

నెమ్మదిగా చెప్పినా, అందులో అల్టిమేటమ్ వున్నట్లు అనిపించింది రంగనాథానికి.

"సరే అయితే .... " అంటూ తలపంకించి వెళ్ళిపోయాడు.

ఆ వెళ్ళడం వెళ్ళడం మళ్ళీరాలేదు. కొండంత ఆశతో వచ్చి ప్రాణానికి ప్రాణంలా వుండి, తనకి కాంతినివ్వడం కోసం ఆమె కాలిపోతూ తనతోటిదే లోకం అనుకొని బ్రతికిన, తన ఇల్లాలు, తన భార్య తనకి ఆధారాన్ని కల్పించిన ఆ దేవత ఏమైంది, ఎలావుంది అన్న ధ్యాసయినా లేదు, ఆ మహారాజుకి – నాలుగేళ్ళు భర్తగా హాయిగా ఆమెని ఏలుకున్న ఆ మగమహారాజుకి –

ఆమె జీవితంలోకి ఎలా ప్రవేశించాడో, అలాగే నిష్క్రమించాడు రంగనాథం. ఆమె ఏకాకిగా మిగిలిపోయింది.

ఇప్పుడామెకి తన వాళ్ళ అండాలేదు.

తనదైన అండా లేదు.

సంపాదన లేదు కనుక ఆమె ఇప్పుడెవ్వరికీ అక్కర్లేదు. అటు తల్లిదండ్రులకీ, ఇటు రంగనాథానికీను

"ఎంత చిత్రం?" తన తల్లీ, తన బామ్మా బ్రతికిన రోజులకీ, ఇప్పటి రోజులకీ ఎంత తేడా?

ఆడది సంపాదించనప్పుడేనయం.

ఆ రోజుల్లో ఆప్యాయతో, ఆదరణో, మానవతో జాలో అభిమానమో, ప్రేమో, ఏదో ఒకటి వుండేది. ఇంట్లో ఆడదానికి హక్కులూ, వ్యక్తిత్వమూ, అభ్యుదయమూ ఏం లేక పోయినా స్త్రీ బ్రతుకు సాఫీగా తాపీగా సాగిపోయేది ఆత్మీయుల మధ్య – ఇప్పుడు? ఇంత అభ్యుదయం సాధించాక స్త్రీకి ఆత్మీయులు ఎవరు? ఆదరణగా చూసేదెవరు?

ఆమె ఆర్జన మీద బ్రతకాలనే తల్లిదండ్రులా?

అసహనంతోనూ, అసూయతోనూ కాలిపోతూ కుమిలిపోతూ ఆమె మీదకంటే ఆమె తెచ్చే జీతం మీదే ఎక్కువ మక్కువ పెంచుకుంటూన్న మొగుడా?

ఆధునిక స్త్రీ అందుకొన్న దేమిటి?

పోగొట్టుకున్నదేమిటి? వ్యక్తిత్వం సంపాదించుకొంది కాని ప్రేమించే వ్యక్తుల్ని కోల్పోయింది. మమతల్ని వదిలి ధనాన్ని కౌగలించుకునే లోకం చిత్రమైన లోకం! విరక్తిగా నవ్వుకొంది ఆమె.

నవ్వుకొని లేచింది మరో ఉద్యోగ ప్రయత్నం కోసం –

మరో జీవితాన్ని ప్రారంభించడం కోసం –

మరోలా బ్రతకడం కోసం –

కన్నవారి ఆప్యాయతలకీ , కట్టుకున్నవాడి అనురాగాలకీ కరువైన నేటి అసంఖ్యాకమైన యువతులలో ఒకతె అయిన ఆమె! ▲